టెన్త్ టాపర్లకు అవార్డులు.. ఉన్నత చదువులకు సహకారాలు..

సారపాక, మార్చి 26: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 2023-24 విద్యాసంవత్సరంలో టెన్త్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు యూత్ ఫర్ కాంపిటీటివ్ అండ్ హెల్తీ సొసైటీ (వైఎఫ్‌సీహెచ్‌ఎస్) ఆధ్వర్యంలో సూర్యం మెమోరియల్ అవార్డుల కింద బహుమతులు అందించనున్నట్లు నిర్వాహకుడు తేజావత్ జానకిరామ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు మొదటి బహుమతిగా రూ.10 వేలు, రెండో బహుమతిగా రూ.5 వేలు, మూడో బహుమతిగా రూ.2,500 చొప్పున అందించనున్నట్లు వివరించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు www.yfchs.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకుంటే అర్హులను గుర్తించి వారి అవార్డులతోపాటు వారి ఉన్నత చదువుల కోసం సహాయ సహకారాలు కూడా అందిస్తామని వివరించారు. అలాగే, మ్యాథ్స్, ఇంగ్లిష్ సబ్జెక్టుల్లో అత్యధిక మార్కులు సాధించిన వారికి కన్సోలేషన్ కింద రూ.1,000 చొప్పున అందిస్తామన్నారు. విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ శిక్షణలు, యూత్‌కు క్రికెట్ పోటీలు, రైతులకు సెమినార్లు, ఆరోగ్య సదస్సులు నిర్వహించనున్నట్లు వివరించారు. పూర్తి వివరాలకు 9949111876, 9676939944 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

ప్రధాన అర్చకుడికి 'పురోహిత బ్రహ్మ'

కొత్తగూడెం టౌన్, మార్చి 26 : సర్ సీవీ రామన్ అకాడమీ 28వ సంవత్సరం ఉగాది పురస్కార మహోత్సవ కార్యక్రమం సికింద్రాబాద్ హరిహర కళాభవన్ క్షేత్రంలో మంగళవారం నిర్వహించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న వేద పండితులను సత్కరించారు. జిల్లాకేంద్రం కొత్తగూడెం మెయిన్ వర్క్‌షాప్ శ్రీ విజయదుర్గా మల్లేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకుడు నుదురుపాటి రామకృష్ణశర్మకు 'పురోహిత బ్రహ్మ' బిరుదును ప్రదానం చేశారు. ప్రశంసాపత్రం, సువర్ణ కంకణం, గోల్డ్‌మెడల్‌ను బహూకరించారు.

ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం దర్శించిన సూదిరెడ్డి

దుమ్ముగూడెం, మార్చి 26: మండల పరిధిలోని నర్సాపురంలో కొలువైన శ్రీద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం (చిన్న అరుణాచలం)ను ఎన్నారై సూదిరెడ్డి రామకృష్ణారెడ్డి కుటుంబసభ్యులతో మంగళవారం దర్శించుకున్నారు. 2026లో ప్రతిష్టాత్మకంగా నిర్మించే ఐదంతస్తుల రాజగోపురానికి ముందు నిర్మించే మండపం, 8 అడుగుల రాతి నందీశ్వరుని విగ్రహానికి సూదిరెడ్డి కుటుంబం రూ.11లక్షలు అందించేందుకు ముందుకు రావడం పట్ల ఆలయ వ్యవస్థాపకులు శివనాగస్వామి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన సూదిరెడ్డి రామకృష్ణారెడ్డికి మెమోంటో, శేషవస్త్రాన్ని అందజేశారు.

ఎన్నికల కోడ్ అతిక్రమిస్తే చర్యలు

ఇల్లెందు రూరల్, మార్చి 26: ఎన్నికల కోడ్ అతిక్రమించిన వారిపై చర్యలు తప్పవని డీఎస్పీ చంద్రభాను హెచ్చరించారు. మంగళవారం ఆయన రొంపేడు, నామాలపాడులో పోలీసులు చేపట్టిన వాహన తనిఖీలను పరిశీలించి మాట్లాడారు. ఎన్నికల కోడ్‌కు లోబడి ప్రతిఒక్కరూ నడచుకోవాలన్నారు. రూ.50 వేల కంటే ఎక్కువ నగదును వెంట తీసుకెళ్లరాదన్నారు. ఎవరైనా అంతకు పైగా నగదుతో పట్టుబడితే ఆ నగదుకు సంబంధించిన ఆధారాలు చూపించాల్సి ఉంటుందన్నారు.

అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన

కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 26 : ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ అనసూయ, ఏఎస్‌సీ డబ్ల్యూ లక్ష్మణరావు, శివభాస్కర్ ఆధ్వర్యంలో గ్రూప్ 1, 2, 3కి సిద్ధమయ్యే అభ్యర్థులకు ఉచిత కోచింగ్ ఇచ్చేందుకు ఎంపికలు నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ భవన్‌లో మంగళవారం సర్టిఫికెట్ల పరిశీలన చేశారు. 30మంది అభ్యర్థులు పాల్గొని తమ సర్టిఫికెట్లను పరిశీలన చేయించుకున్నారు. ఎంపికైన వారికి ఉచితంగా కోచింగ్ ఇవ్వనున్నారు.

ఫిజిక్స్ పరీక్ష ప్రశాంతం

కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 26 : జిల్లాలో జరుగుతున్న పదో తరగతి పరీక్షల్లో భాగంగా ఐదోరోజు మంగళవారం ఫిజిక్స్ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. రెగ్యులర్ విద్యార్థులు 12,341 మందికి 12,292 మంది హాజరయ్యారు. 49మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు డీఈవో వెంకటేశ్వరచారి తెలిపారు. డీఈవో 4 సెంటర్లు, ఫ్లైయింగ్ స్క్వాడ్ 19 సెంటర్లను సందర్శించారు. ప్రైవేట్ విద్యార్థులు 375 మందికి 328మంది హాజరయ్యారు. 47మంది గైర్హాజరయ్యారు.

కేవోసీ పీవోకి సన్మానం

టేకులపల్లి, మార్చి26: సింగరేణి ఇల్లెందు ఏరియా కోయగూడెం ఓసీ పీవోగా బదిలీపై వచ్చిన వి.శ్రీనివాస్‌ను మంగళవారం ఓసీలో బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు రాజు, సౌరభ్ సుమన్, రవికుమార్, శ్రీకాంత్, కృష్ణ, లీలకృష్ణ, రామస్వామి పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

జూలూరుపాడు, మార్చి 26 : మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను ఖమ్మం పార్లమెంట్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి సత్యప్రసాద్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. లైన్‌తండా, కొమ్ముగూడెం, మాచినేనిపేటతండా, మాచినేనిపేట, పడమటనర్సాపురం, గ్రామాల్లో ఉన్న పోలింగ్ బూతులను ఎంపీడీవో కరుణాకర్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. పోలింగ్ బూతుల్లో విద్యుత్ సౌకర్యం, మంచినీటి ఏర్పాట్లు, బాత్‌రూంలు, ప్రహరీ ఏర్పాట్లను పరిశీలించారు. వారివెంట ఎంపీవో తులసీరాం పాల్గొన్నారు.

ఉపాధి హామీని కూలీలు సద్వినియోగం చేసుకోవాలి

చండ్రుగొండ, మార్చి 26: జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో అశోక్ కూలీలకు అన్నారు. మంగళవారం రావికంపాడు గ్రామ శివారులో జరుగుతున్న పంట పొలాలకు రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. ఉపాధి కూలీల హాజరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎంతమంది కూలీలు పనులు కావాలన్న అంత మందికి పనులు కల్పిస్తామన్నారు. ఆయన వెంట గ్రామపంచాయతీ కార్యదర్శి కిరణ్, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలపై దాడులను నియంత్రించాలి

అశ్వారావుపేట టౌన్, మార్చి 26: దేశంలో మహిళలపై జరుగుతున్న దాడులను నియంత్రించటంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని ఈ దాడులను అరికట్టేందుకు ప్రత్యేక చట్టాలను తీసుకువచ్చి కటిన చర్యలు చేపట్టాలని ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి కెచ్చెల కల్పన అన్నారు. మంగళవారం సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ ఆఫీస్‌లో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. బీజేపీ, మతోన్మాద ఫాసిస్ట్ విధానాలకు వ్యతిరేకంగా త్వరలో జరుగనున్న ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో కంగాల భూలక్ష్మి, కే లక్ష్మి, కే పద్మ, గంగ, టీ దుర్గ పాల్గొన్నారు.

ఎంపీడీవో పర్యటన

టేకులపల్లి, మార్చి 26: తడికలపూడి పంచాయతీలో మంగళవారం ఎంపీడీవో రవీంద్రరావు పర్యటించారు. హరితహారం నర్సరీలను పరిశీలించారు. వేసవి నేపథ్యంలో మొక్కల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం ప్రాథమిక పాఠశాలలు, అంగన్‌వాడీ, పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పర్యటనలో ఎంపీవో లక్ష్మీగణేష్, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

ఏటీఎం కార్డుల వాడకంపై అవగాహన

పాల్వంచ రూరల్, మార్చి 26 : విద్యార్థులు ఏటీఎం కార్డుల వాడకంలో జాగ్రత్త వహించాలని పాల్వంచరూరల్ ఏఎస్సై సుధాకర్ సూచించారు. మండలంలోని కిన్నెరసానిలో మంగళవారం అవగాహన సదస్సు ఏర్పాటుచేశారు. అపరిచితులకు ఎట్టిపరిస్థితుల్లోనూ కార్డులు ఇవ్వకూడదని సూచించారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

విద్యతోనే సమాజంలో ఉన్నత స్థానం: ఎమ్మెల్యే

మణుగూరు టౌన్, మార్చి 26: విద్యతోనే సమాజంలో ఉన్నత స్థానం లభిస్తుందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించడం విద్యతో సాధ్యమని స్పష్టం చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని సుందరయ్యనగర్‌లో గల బ్రైట్‌మైండ్స్ ప్లేస్కూల్లో మంగళవారం స్కూల్ వార్షికోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. విద్యార్థులు శ్రద్ధగా చదువుకోవాలని సూచించారు. పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలని ఆకాంక్షించారు. ఎంపీటీసీ గుడిపూడి కోటేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.

బ్రైట్ మైండ్స్ పాఠశాలలో చిన్నారులతో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

'లెవలింగ్ కార్మికులను కాంట్రాక్టు కార్మికులుగా గుర్తించాలి'

మణుగూరు టౌన్, మార్చి 26: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సింగరేణి వేబ్రిడ్జి కోల్ లారీ లోడింగ్, అన్ లోడింగ్ లెవలింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు మంగళవారం స్థానిక ప్రజాభవన్‌లో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ బాధ్యులు మాట్లాడుతూ.. వేబ్రిడ్జి కోల్ లారీ లోడింగ్, అన్‌లోడింగ్ లెవలింగ్ కార్మికులను సింగరేణి కాంట్రాక్టు కార్మికులుగా గుర్తించి వేతనాలు చెల్లించాలని, సీఎంపీఎఫ్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఖాళీగా ఉన్న క్వార్టర్లను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. యూనియన్ నాయకులు జక్కుల రాజబాబు, కృష్ణ, శంకర్, కాంగ్రెస్ నాయకులు పీరినాకి నవీన్, గాండ్ల సురేశ్, సుధాకర్, బీ.శివ, సైదులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ప్రణీత్

ప్రణీత్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ భద్రయ్య

టేకులపల్లి, మార్చి 26: టేకులపల్లి ఏకలవ్య స్కూల్ ఎనిమిదో తరగతి విద్యార్థి సీహెచ్ యోగేంద్ర ప్రణీత్ ఈ నెల 28 నుంచి గుజరాత్‌లో జరుగనున్న జాతీయస్థాయి సబ్ జూనియర్ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు తెలంగాణ తరపున ప్రాతిని ధ్యం వహించనున్నాడు. ఈ సందర్భంగా ప్రణీత్‌ను మంగళవారం ప్రిన్సిపాల్ కె.భద్రయ్య అభినందించారు. ప్రణీత్ ఇటీవల నల్గొండలో జరిగిన రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో ప్రతిభకనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడని ప్రిన్సిపాల్ తెలిపారు.

వేలం ద్వారా పంచాయతీకి పెరిగిన ఆదాయం

చర్ల, మార్చి 26: మండల కేంద్రంలోని మేజరు పంచాయతీ చర్ల మార్కెట్, పశువుల సంత 2024-2025 సంవత్సరానికి మంగళవారం నిర్వహించిన వేలంలో గతంలో కంటే ఎక్కువ ఆదాయం వచ్చింది. పంచాయతీకి ప్రధాన ఆదాయానిచ్చే పశువుల సంతను వేలం లో గంధ రవి రూ.24,80,000కు, మార్కెట్ వేలంలో రూ. 3,80,00, ఇర్పా సర్వేశ్వరరావు, జంతువధను వేలంలో గంధం రాజు వేలంలో సొంతం చేసుకున్నారని ఈవో కృష్ణ తెలిపారు.

మద్యం, నగదు రవాణా చేస్తే చర్యలు: తహసీల్దార్

సారపాక, మార్చి 26: ఎన్నికల సంఘం నిబంధనలకు విరుద్ధంగా మద్యం, అక్రమ నగదు వంటివి అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ ముజాహిద్ స్పష్టం చేశారు. నిబంధనలను ఉల్లంఘించి మద్యాన్ని గానీ, అక్రమ నగదును గానీ తరలిస్తే వాటిని స్వాధీనం చేసుకుని బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల పరిధిలోని మోరంపల్లిబంజరలో ఏర్పాటుచేసిన ఎస్ఎస్‌టీ చెక్‌పోస్టును మంగళవారం ఆయన తనిఖీ చేశారు. అనంతరం వచ్చిపోయే వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం నిబంధన మేరకు రూ.50 వేల కంటే మించి నగదును రవాణా చేస్తే వాటిని స్వాధీనం చేసుకొని సీజ్ చేస్తామని అన్నారు. ఆర్ఐ ముత్తయ్య, ఇరిగేషన్ ఏఈ పృథ్వీ, రెవెన్యూ, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

మోరంపల్లిబంజర్ చెక్‌పోస్టు వద్ద వాహనాన్ని తనిఖీ చేస్తున్న తహసీల్దార్ ముజాహిద్

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

కొత్తగూడెం అర్బన్, మార్చి 26 : అంగన్‌వాడీ టీచర్లు చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ప్రతినిధులు, ఐసీడీఎస్ ఉన్నతాధికారులు సూచించారు. స్థానిక సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం భవనంలో మంగళవారం జరిగిన అవగాహన కార్యక్రమంలో వారు ప్రసంగించారు. మానవ హక్కులు, వినియోగదారుల హక్కులు, సమాచారపు చట్టం, లీగల్ సర్వీసెస్ అథారిటీ చట్టం, పోక్సో చట్టం, ఆన్‌లైన్ మోసాలు తదితర చట్టాలపై అవగాహన కల్పించి వారి సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ బొడ్డపాటి దాసు, అంగన్‌వాడీ సీడీపీవో సలోమి, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ అధ్యక్షుడు మంచు కిరణ్ కుమార్, తెలంగాణ స్టేట్ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ అధ్యక్షురాలు యనమల రుక్మిణి, హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ తేళ్లూరి చిన్నయేసు, లక్ష్మి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ప్రతినిధులు

సామాజిక సేవలో మణుగూరు లయన్స్ క్లబ్‌కు అవార్డులు

రీజియన్ మీట్‌లో అవార్డులు పొందిన మణుగూరు లయన్స్ క్లబ్ సభ్యులు

మణుగూరు టౌన్, మార్చి 26: అత్యుత్తమ సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకుగాను మణుగూరు లయన్స్ క్లబ్ పలు అవార్డులు సొంతం చేసుకుంది. రీజియన్‌లోని 11క్లబ్బుల్లో ఉత్తమ సర్వీస్ విభాగంలో బెస్ట్ సర్వీస్ క్లబ్‌గా మణుగూరు నిలిచింది. కొత్తగూడెంలో ఇటీవల జరిగిన రీజియన్ మీట్‌లో మణుగూరు క్లబ్ బాధ్యులను రీజియన్ చైర్‌పర్సన్ గబ్బెట రాజయ్య మణుగూరు క్లబ్ సభ్యులకు అభినందించారు. ముమ్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల అభిమానాన్ని పొందాలని ఆకాంక్షించారు. ఉత్తమ రీజియన్ ప్రెసిడెంట్‌గా గాజుల పూర్ణచందర్‌రావు, ఉత్తమ రీజియన్ సెక్రెటరీగా మీరా హుస్సేన్, బెస్ట్ సపోర్ట్ చార్టర్ ప్రెసిడెంట్‌గా పిల్లారిశెట్టి హరిబాబు, సెకండ్ ట్రెజరర్‌గా అడబాల నాగేశ్వరరావు అవార్డులు అందుకున్నారు. వివిధ విభాగాల్లో మరికొన్ని అవార్డులు లభించాయి. క్లబ్ బాధ్యులు పాల్గొన్నారు.

గుండె వ్యాధి బాధితురాలికి 'చేయూత' ఆర్థికసాయం

బాధితురాలికి ఆర్థికసాయం అందిస్తున్న ట్రస్టు బాధ్యులు

బూర్గంపహాడ్, మార్చి 26: మండలంలోని మోరంపల్లి బంజర్ ఎస్సీ కాలనీకి చెందిన బాధితురాలు గొల్లమందల రమణకు గ్రామానికి చెందిన 'చేయూత' ట్రస్టు నిర్వాహకులు మంగళవారం రూ.5 వేల ఆర్థికసాయం అందించారు. రమణ భర్త చనిపోవడంతో ఆమె కూలి పనులు చేస్తూ జీవిస్తోంది. ప్రస్తుతం ఆమె గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతోంది. విషయం తెలుసుకున్న చేయూత ట్రస్టు నిర్వాహకులు వైద్య ఖర్చుల నిమిత్తం మంగళవారం ఆమెకు రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు. ట్రస్టు బాధ్యులు కైపు లక్ష్మీనారాయణరెడ్డి, కే.వెంకటేశ్వర్లు, కే.నాగిరెడ్డి, జక్కిరెడ్డి మల్లారెడ్డి, పుట్టి రాజేశ్, గాదె నర్సిరెడ్డి, కైపు రామచంద్రారెడ్డి, కామిరెడ్డి వెంకటరెడ్డి, శెనగ మల్లేశ్వరరావు, కైపు చిన్న నాగిరెడ్డి, కైపు వెంకటనాగిరెడ్డి, బీ.వెంకట్రామిరెడ్డి, ప్రతాప్, పంచాయతీ కార్యదర్శి భవానీ పాల్గొన్నారు.

అధికారులూ...ప్రొటోకాల్ పాటించాలి

అశ్వారావుపేట, మార్చి 26: మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో అధికారులు ప్రోటోకాల్ పాటించటం లేదని, ఇప్పటికైనా ప్రోటోకాల్ పాటించాలని ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల జరిగిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపలకు ఎంపీపీకి కనీస సమాచారం అందించలేదన్నారు. ఎన్నడూ లేనివిధంగా అధికారులు ప్రతిపక్షం ప్రజాప్రతినిధుల పట్ల వివక్ష చూపుతున్నారని ఆరోపించారు. అనంతరం శాఖల వారీగా అధికారులు ప్రగతి నివేదికలు సమావేశంలో వివరించారు. ఎంపీడీవో జీ శ్రీనివాసరావు, గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారులు, ఎంపీటీసీలు, పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలు కల్పించాలి

ములకలపల్లి, మార్చి 26: మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్, మౌలికసదుపాయాలు కల్పించాలని అఖిలపక్ష నాయకులు ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు మంగళవారం ఆయన స్వగృహంలో వినతి పత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. బస్‌స్టాండ్, మూత్రశాలలు, కరెంటులైన్ ఏర్పాటు చేయాలన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో నాయకులు వెంకటేశ్వరరావు, శనగపాటి అంజి, శనగపాటి సీతారాములు, నరాటి ప్రసాద్, పువ్వాల లలితరావు, ముదిగొండ రాంబాబు, ఊకంటి రవి, నూపా భాస్కర్, కల్లూరి కిశోర్, కొదుమూరి వీరగోపాల్ తదితరులు ఉన్నారు.

పర్ణశాల రామయ్యను దర్శించుకున్న మాజీ ఉపరాష్ట్రపతి సతీమణి

పర్ణశాల, మార్చి 26: ప్రముఖ పుణ్యక్షేత్రమైన పర్ణశాల రామయ్యను మాజీ ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్యనాయుడి సతీమణి ఉషా నాయుడు, కుటుంబ సభ్యులు మంగళవారం దర్శించుకొని పూజలు చేశారు. ఆలయ అర్చకులు శేషకిరణ్‌కుమార్ చార్యులు, ఆలయ అధికారులు వీరికి స్వాగతం పలికి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఉన్న పంచవటి, నారచీరెల ప్రాంతం, గోదావరి నదీ ప్రాంతాలను సందర్శించి ఆలయ విశిష్టతను అడిగి తెలుసుకున్నారు.

రామయ్య సన్నిధిలో ఉప రాష్ట్రపతి సతీమణి ఉషానాయుడు, కుటుంబ సభ్యులు

భద్రాద్రి రామయ్యకు నిత్య కల్యాణం

భద్రాచలం, మార్చి 26: భద్రాచలం సీతారామచంద్రస్వామివారి దివ్యక్షేత్రంలో మంగళవారం స్వామివారి కల్యాణాన్ని అర్చకులు ఘనంగా నిర్వహించారు. అనంతరం బేడా మండపంలో స్వామివారికి శాస్త్రోక్తంగా నిత్య కల్యాణం జరిపి కల్యాణంలో పాల్గొన్న దాతలకు స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

కల్యాణం జరిపిస్తున్న అర్చకుడు

వైభవంగా సంతాన వేణుగోపాలస్వామి కల్యాణం

జూలూరుపాడు, మార్చి 26 : మండల పరిధిలోని కాకర్ల గ్రామ సమీపంలో ఉన్న రుక్మిణీ సమేత సంతాన వేణుగోపాలస్వామి కల్యాణ మహోత్సవాన్ని మంగళవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. పాలగుట్టను విద్యుత్‌దీపాలతో సుందరంగా అలంకరించారు. శ్రీకృష్ణ సేవా సమితి నిర్వాహకులు కల్యాణాన్ని ఏర్పాటు చేయగా పీటలపై దంపతులు అధిక సంఖ్యలో కూర్చొని కల్యాణ క్రతువును కనులారా వీక్షించారు.

వైభవంగా స్వామి వారి బ్రహ్మోత్సవాలు

అన్నపురెడ్డిపల్లి, మార్చి 26: అన్నపురెడ్డిపల్లి బాలాజీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం ఆలయంలో అర్చకులు చతుస్థానార్చన, నిత్యహవనం, హోమాలు, నిత్యపూర్ణాహుతి, ప్రత్యేక పూజలు చేశారు. యజ్ఞాచార్యులు ప్రతాపురం గిరిధరాచార్యులు ఆధ్వర్యంలో అర్చకులు స్వామికి ప్రత్యేక పూజలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం స్వామి వారి రథాన్ని పువ్వులు, విద్యుద్దీపాలతో అలంకరించి మేళతాళాలు, కోలాటాలు, పురోహితుల వేదమంత్రాల నడుమ గ్రామ పుర వీధుల్లో ఊరేగింపుగా రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.

రథోత్సవం చేస్తున్న అర్చకులు

ముగిసిన ముత్యాలమ్మ జాతర

దుమ్ముగూడెం, మార్చి 26: మండల పరిధిలోని అచ్యుతాపురంలో ఈ నెల 25న ప్రారంభమైన జాతర మంగళవారంతో ముగిసింది. రెండు రోజుల పాటు ముత్యాలమ్మ అమ్మవారిని భక్తులు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోయ సంప్రదాయంతో ముత్యాలమ్మ అమ్మవారికి మొక్కులు చెల్లించి నైవేద్యాలు సమర్పించారు. సోంది మల్లు దొర, వెంకటేష్, పిసోడి మారయ్య, తెల్లం ధర్మయ్య, తెల్లం వీరాస్వామి, తెల్లం లక్ష్మీనర్సు, కణితి నారాయణ, పూనెం రామ్మూర్తి, జాతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ టికెట్లకు అనూహ్య స్పందన

భద్రాచలం, మార్చి 26: భద్రాచలం సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో ఏప్రిల్ 17న నిర్వహించే శ్రీరామ నవమి ఆన్‌లైన్ టికెట్లకు అనూహ్య స్పందన వస్తుందని దేవస్థాన అధికారులు తెలిపారు. రూ.7500 ఉభయదాతల టికెట్లను 750 ఆన్‌లైన్‌లో ఉంచగా ఒక్కరోజులోనే 83 టిక్కెట్లను భక్తులు బుక్ చేసుకున్నారు. సెక్టార్ 1బీ రూ.2500 టికెట్లు 590 ఆన్‌లైన్ పెట్టగా 16 టికెట్లు, సెక్టార్ 1సీ రూ.2వేల టిక్కెట్ 190కి 14, సెక్టార్ 1డీ రూ.వేయికి 395 టిక్కెట్లకు 40 టికెట్లు బుక్ అయ్యాయి. వెయ్యి సెక్టార్ 1 ఈ 395 టికెట్లకు 20, సెక్టార్ 2ఏ రూ.300 టికెట్లు 490 అందుబాటులో ఉంచగా 122 టికెట్లను భక్తులు ఆన్‌లైన్ ద్వారా బుక్ చేసుకున్నారు. భక్తుల నుంచి స్పందన వస్తుందని దేవస్థానం అధికారులు పేర్కొన్నారు. అదే విధంగా పట్టాభిషేకం కోసం రూ.1500 టిక్కెట్లను 750 అందుబాటులో ఉంచగా 20 టికెట్లు, రూ. 500 టికెట్లు 880కి 11 టికెట్లు, రూ.100 టికెట్లు 800 ఆన్‌లైన్‌లో ఉంచగా 13 టికెట్లు బుక్ అయ్యాయి.

భవన నిర్మాణ దాతలకు సన్మానం

దుమ్ముగూడెం, మార్చి 26: మండలంలోని నర్సాపురంలోని సూదిరెడ్డి నాగిరెడ్డి ఆదిలక్ష్మమ్మ మెమోరియల్ ఉన్నత పాఠశాలను అమెరికాలో ఉంటున్న పాఠశాల భవన నిర్మాణ దాతలు సూదిరెడ్డి రామకృష్ణారెడ్డి, రామ్మోహన రెడ్డి సోదరులు సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. మంచిగా చదివి పాఠశాలతో పాటు తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలన్నారు. హెచ్ం బొల్ల వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు సత్కరించారు.

కనీస వేతనాల జీవోను సవరించాలి

భద్రాచలం, మార్చి 26: 12 సంవత్సరాలుగా కనీస వేతనాల జీవోల సవరణ జరుగలేదని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మచారి అన్నారు. మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవోల్లో కనీస వేతనాలు కార్మికులకు తీవ్ర నష్టం కలిగించేలా ఉన్నాయని విమర్శించారు. కార్యక్రమంలో గడ్డం స్వామి, నాగరాజు, శ్యామల అజయ్‌కుమార్, రాయల రాములు, ప్రసాద్, దుర్గ, శ్రీనివాసరావు, రాము, శ్రీను, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

తోటి వర్కర్‌పై గొడ్డలితో దాడి

అశ్వారావుపేట, మార్చి 26: డబ్బుల వ్యవహారంతో ఒక లారీ క్లీనర్ తోటి వర్కర్‌పై గొడ్డలితో దాడి చేసిన ఘటన పట్టణంలో చోటుచేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని నందమూరి నగర్‌కు చెందిన లారీ క్లీనర్ రంజాన్, కూలి పని చేసుకుంటున్న మడకం చిన్ని ఒకే ప్రాంతంలో ఉంటున్నారు. సోమవారం ఇద్దరు కలిసి మద్యం సేవించారు. ఇరువురి మద్య డబ్బుల విషయంలో వాగ్వాదం జరిగింది. తిరిగి మంగళవారం డబ్బుల కోసం రంజాన్ ఇంటికి వెళ్లి చిన్ని తిరిగి ఘర్షణ పడ్డాడు. దీంతో ఆగ్రహించిన రంజాన్ గొడ్డలితో చిన్ని